ఆనందలక్ష్మీ ఆర్ట్స్

శ్రీ సీతా కల్య



రచన: ముళ్ళపూడి వెంకటరమణ సంగీతం: కె.వి.మహదేవ

దర్శకత్వం: **బాపు** నిర్మాత: **పింజల ఆనంద**

తారాగణం

గుమ్మడి, కాంతారావు, ధూళిపాళ, ముక్కామల, మిక్కిలినేని
త్యాగరాజు, విజయకృష్ణ, కృష్ణమూర్తి, రాజేష్, మల్లాది
కె. సత్యనారాయణ రావణబ్రహ్మ
రవి శ్రీరామచంద్రుడు
జమున, మమత, పి.ఆర్. వరలక్ష్మి, హేమలత, ఉషాచౌదరి
శశిరేఖ, శ్యామల, పూర్ణిమ, ఝాన్సి, పార్వతి
జయప్రద సీత

టెక్నీషియన్సు :

రచన - ముళ్ళపూడి వెంకటరమణ
కెమెరా - కె. ఎస్. ప్రసాద్
స్పెషల్ ఎఫెక్ట్సు - రవికాంత్ నగాయిచ్
సంగీతం కె. వి. మహదేవన్
పాటలు - ఆరుద్ర, డా.సి. నారాయణరెడ్డి
గబ్బిట వెంకట్రావ్
గాయకులు - పి. సుశీల, వసంత
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
రామకృష్ణ, పి. బి. శ్రీనివాస్
కూర్పు - బి. కందస్వామి
నృత్యాలు - రాజు శేషు
కళ - కుదరవల్లి నాగేశ్వరరావు
సహాయకుడు - పింజల వెంకటేశ్వరరావు
మేకప్ - సాంబయ్య, జయకృష్ణ,
మాధవరావు, నాగేశ్వరరావు
దుస్తులు - పి. వెంకట్రావ్

శిరోజాలంకరణ - కమల కన్నయ్య
సహకార దర్శకుడు - వి.ఎస్.రంగస్వామి
స్టిల్స్ - పి. యన్. రామస్వామి
(విజయలక్ష్మి ఫొటో స్టూడియో)
సాంగ్స్ రికార్డింగ్ & రీ-రికార్డింగ్ — స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
పబ్లిసిటి - అన్నపూర్ణ పబ్లిసిటీస్
ప్రెస్ రిలేషన్స్ - శ్రీకృష్ణ (మెరుపు)
పబ్లిసిటి డిజైన్స్ - వెంకటేశ్వర
స్టూడియో - వాహిని, ఎ.వి.యం
లాబరేటరి - ఫిలిం సెంటర్ (మద్రాసు)
ప్రొడక్షన్ మేనేజర్సు - ఎస్. ఎస్. శర్మ,
జానకీపతి, పి. పి. సుబ్బారావు
సహకార సంగీత దర్శకుడు - పుహళేంది
కూర్పు సహాయకుడు - శివం

నిర్మాత :
పింజల ఆనందరావు

స్క్రీన్ ప్లే, దర్శకత్వం :
బాపు

శ్రీ పద్మనాభ, విజయవాడ-౨.

"సీతా కల్యాణం"

పాటలు - పద్యాలు

త్యాగరాజ కృతి

పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్

మా జానకి చెట్టబట్టగా
మహరాజు వైతివి....॥

రాజరాజ వర రాజీవాక్ష నిను
రావణారివని రాజిల్లు కీర్తియు....॥

కానకేగి ఆజ్ఞమీరక మాయాకారమునిచి
శిఖి చెంతనే యుండి దానవుని వెంటనే చని
అశోక తరుమూలనే యుండి
వాని మాటలకు కోపగించక కంట వధియించకయే యుండి
శ్రీ నాయకా యశము నీకే కల్గసేయలేదా
త్యాగరాజ పరిపాలా....॥

శ్లోకం :

పాడినవారు : పి. సుశీల

రావణాసురుడు ముల్లోకాలను అల్లకల్లోలం చేస్తున్నాడు
యోగనిద్రలోవున్న శ్రీ మహావిష్ణువుని లక్ష్మీదేవి మేల్కొలిపింది

విష్ణుం జిష్ణుం మహావిష్ణుం
ప్రభ విష్ణుం మహేశ్వరం
అనేక రూపం దైత్యాంతం
నమామి పురుషోత్తమం॥

రచన : ఆరుద్ర

పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, వసంత

అయోధ్యలో దశరథ మహారాజు సంతానాన్ని కోరి
పుత్రకామేష్ఠి ప్రారంభించాడు

సీతారాముల శుభ చరితం రసభరితం
ఇది నిరతం హత దురితం ....

కమనీయం రమణీయం
అనుదినమూ స్మరణీయం ....

సుర దుందుభులు శుభము శుభమనుచు మ్రోగినవి
ధరలోన విరివాన తనివార కురిసినది
ఏ యుగమ్మున మరల యిది జరగదను రీతి
వేయి కన్నులు విచ్చి వేచియున్నది జగతి
మొదలాయె దశరథుని యజ్ఞమ్ము
ఇదే శ్రీరామ అవతార లగ్నమ్ము....

దశరథుని యజ్ఞం ఫలించింది

పరమ పవిత్రము నరపతి యాగము పరిసమాప్తమాయె
యజ్ఞపురుషుడుదయించి హోమమున యజ్ఞఫలమ్మొసగె

పాయస పాత్రను అంది పరమానందము చెంది
బాష్పానందము చిందె భార్యల జూచె దశరథుడు

పెద్ద భార్యకు సగపాలొసగెను
ముద్దుల భార్యకు మిగిలిన దిచ్చెను
ఇద్దరు సుదతులు మధ్యమ సతికి
యిచ్చిరి ప్రేమతో చెరిసగము....॥

కౌసల్య గర్భాన జనించటానికి శ్రీ మహావిష్ణువు బయలుదేరాడు

శతకోటి రవి తేజము
మితిమించు హరితేజము
ఆశ్రిత కోటి సుర భూజము
క్షితికైనదే పయనము

శేషాహి వెనువెంట శంఖ చక్రము జంట
హరితోటి కదలంగ సురకోటి నుతియించెను

సాకీ : నాధుని క్షణమైన ఎడబాయలేక
జగన్నాథుని ఎడబాసి దివినుండలేక
ఆదిలక్ష్మిదేవి వేదవతి రూపాన
అవనికే అరుదెంచెను ....

రచన : గబ్బిట వెంకట్రావు

పద్యం : పాడినది : పి. సుశీల

తపోనిష్ఠలోవున్న వేదవతిని చెరపట్ట ప్రయత్నించిన రావణాసురుడు ఆమె కోపాగ్నికి గురి అయాడు

అతివల పరాభవించు ద్రోహాత్మ నీకు
పతన మాసన్నమయ్యె దర్పంబు వలదు
తులువ ! నీ స్పర్శచే మేను మలినమయ్యె
అగ్నిజొత్తు అయోనిజనై జనింతు
నిను వధించెడు మృత్యురూపిణిగ మారి
సకల లంకా వినాశంబు సలుపుదాన !

శ్లోకం॥ పాడినవారు : పి. బి. శ్రీనివాస్

లంకలో బంగారు పద్మంలో ప్రభవించిన పసిపాప విభీషణునికి లక్ష్మీదేవిలా గోచరించింది

శుద్ధ లక్ష్మీర్మోక్ష లక్ష్మీర్జయలక్ష్మీ సరస్వతీ
శ్రీ లక్ష్మీ ర్వరలక్ష్మీ ప్రసన్నాం మమ సర్వదా॥

శ్లోకం : పాడినవారు : పి. బి. శ్రీనివాస్

విభీషణుడు శుక్రాచార్యుని ఆజ్ఞ ప్రకారం పసిపాపవున్న పేటికను సముద్రుడికి అందజేశాడు

లక్ష్మీం క్షీర సముద్ర రాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మంద కటాక్షలబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం॥

రచన : ఆరుద్ర పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, వసంత

దశరధునికి రాముడే లోకం, రాముడే సర్వస్వం. క్షణం వదలలేక రాముడితోనే కాలక్షేపం చేసేవాడు. కైకమ్మ రాముణ్ణి కంటికిరెప్పలా చూసుకునేది.

అంతా రామమయం
దశరథ నృపతికి – అంతా రామమయం॥

రాముని తోటిదె లోకమ్ము రామునిపైనే ప్రాణమ్ము
రాముని పేరే వేదం రూపే మోదం
పలుకులె మోహన గానం

కన్నది మాత్రం కౌసల్యయినా
కైకే రాముని తల్లి
అరక్షణమైనా రాముని విడిచి
బ్రతకదు రెండవతల్లి

అంతా రామమయం
కైకాదేవికి అంతా రామమయం... ॥

విద్దెము విద్దెములాడే రాముని ముద్దులు చూడాలి
ముద్దిమ్మంటే ముందుకు ఉరికే మురిపెం చూడాలి
అడిగినదేదో యివ్వకపోతే అల్లరి చూడాలి
మరపించాలు పెట్టేవేళ మారాం చూడాలి
పట్టిన పంతం చూడాలి బెట్టూ బింకం చూడాలి
కోరిన కోరిక తీరేవేళ గోమును చూడాలి

అందని చంద్రుని క్రిందికి దించిన అమ్మను చూడాలి
చంద్రునిచూచి నవ్వే యింకో చంద్రుని చూడాలి రామచంద్రుని చూడాలి॥

రచన : ఆరుద్ర   పాడినవారు : పి. సుశీల, వసంత

చెల్లెళ్లు ఆటపాటలలోవుంటే సీతమాత్రం పూజాగృహంలో వుండేది.
మహావిష్ణువు విగ్రహాన్ని రెప్పవెయ్యకుండా చూస్తూ కూచునేది

ఏదీ ? ఏదీ ?
ఇంతవరకూ యిచటే ఉన్నది
యింతలో ఏమైనదమ్మా
ఏదీ ? ఏదీ ? ఏదీ సీతమ్మ ....

చిట్టీ పొట్టీ ముద్దులమూట
చిన్నారి పొన్నారి సీతమ్మ
అవును అవును అందాలరాశి
రాముని గన్న మా యమ్మ ....

అల్లన మెల్లన పారాడుతుంటే
హంసధ్వనులే ఓయమ్మ
ఘల్లు ఘల్లు గజ్జెలమోత
చల్లని గానమె అవునమ్మా

అహరహము పూజా గృహమ్మున
హరి మనోహర విగ్రహమునే
బాల జానకి తనివితీరా చూసుకుంటుంది.
ఆ నీల వర్ణుని పొందు ఎపుడని ఎదురుచూస్తుంది

రచన : ఆరుద్ర

పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, వసంత

జనకుని యింట శివధనుస్సు వుంది.
సీతమ్మ ఆ వింటి కథ అడిగితే దాని వృత్తాంతం చెప్పాడు శతానందుడు.

జానకి రాముల కలిపే విల్లు
జనకుని యింటనె ఉన్నది
ఈ యింటికి ఆ వింటికి
ఘనమగు కథ యొకటున్నది

తారకాసురుని తనయులు ముగ్గురు
దారుణ బలయుతులు
విపరీతమ్మగు వరముల పొంది
కట్టిరి త్రిపురములు

ఆ కోటల చుట్టు పెట్టిరి
ఎన్నో రక్కసి రక్షణలు
ఎదురులేదని చెలరేగిరి
ఆ త్రిలోక కంటకులు

దారుణ హింసలు తాళజాలక
తల్లడిల్లి సురలు
హిమాలయమ్మున త్రినేత్రధారికి
తెలిపినారు మొరలు

సర్వదేవమయ శర్వ మహేశ్వర
శరణు శరణు శరణు

శత్రుభయంకర పాపలయంకర
శరణు శరణు శరణు
గర్వాంధులు ఆ త్రిపురాసురులు
కడతేర్ప నిదే అదను
పాహిమాం పాహిమాం పాహిమాం పాహిమాం

మేరు పర్వతము వింటి బద్ధగా
ఆదిశేషుడే వింటినారిగా
నలువ రాణియే వింటి గంటగా
నారాయణుడే వింటి శరముగా
అమరెను శివునికి విల్లు
అసురుల ఆయువు చెల్లు....

చండ ప్రచండ అఖండ బలుండగు
గండర గండడు శివుడు
కొండ రథముపై కొండ వింటితో
దండిమగల చెండాడె....

రచన : ఆరుద్ర పాడినవారు : పి. సుశీల, వసంత, రమోలా, ఉదత

ఆదిలక్ష్మి అయిన సీతకు చెలికత్తెల ఆటపాటలమీద ధ్యాసవుండేదికాదు. నీలమేఘంలో, నెమలి ఫించంలో ఆమెకు మహావిష్ణువే కనపడేవాడు

సీతమ్మకు సింగారం చేతాము రారమ్మ
సిరితల్లి ముచ్చటలు చూతాము రారమ్మ....

దువ్వకముందే దువ్విన రీతి
తోచే నల్లని కురులు - అందు
తురుముటకోసం నోములు నోచును
తోటలోని విరులు
నీల వర్ణుడు నిండిన కనులకు
కాటుక ఏలమ్మా
ఫాల భాగమున దిద్దిన తిలకము
బాలభానుడే అవునమ్మా ....

ఒక్కా ఓ చెలియ రెండూ రేపన్నా
మూడు ముచ్చిలుక నాలుగు నందన్నా
ఇదుం చిటి గొలుసు ఆరుం జవ్వాది

ఏడుం పేడుకలు ఎనిమిది ఎలమంద
తొమ్మిది తోకుచ్చు పదీ పట్టెడ ।
చెంగనాలో చెంగనాలు ।

ఆటలలోన హరినే తలచి మనలోకంలో ఉండదు
పంటలవేళ పరాకువల్ల పడతి జానకి పండదు
చెంపకు చారెడు కన్నులు అయితే
ఎల్లాగమ్మా మూసేది .... సంగ్యూ? సై ।।
దాగిన వారిని వెదకదు సీత ఎల్లాగమ్మా ఆడేది....

బంతుల ఆటకు యింతీ రావే
ఇదిగో బంతిపూల బంతీ
ఇదిగో సన్నజాజి బంతి
ఇదిగో మల్లెపూల బంతీ
ఇదిగో కలువపూల బంతి

చెలికత్తెలు విరిబంతులు రువ్వ
చిరునవ్వులు రువ్వను సీతమ్మ
ఆదిలక్ష్మికి పూవుల పూజలు
అలవాటేగద జానమ్మా ....

పద్యం

రచన : గబ్బిట వెంకట్రావ

పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్

రాముణ్ణి విశ్వామిత్రుడివెంట అడవులకు పంపినప్పుడు అందరికంటే ఎక్కువ శోకించింది కైకమ్మ. రాముడికి రక్షచెప్పి ఆశీర్వదించింది.

నా తండ్రి వనసీమ నడయాడు సమయాన
వసివాడ నీకు మా వసుధమాత ।
సంచార పథములో శ్రమ నందునో యేమొ
అలసట తీర్పుమా మలయ పవన ।
అకొన్న తరుణాన అమృతంబు వర్షించి
కరుణ కాపాడుమా వరుణదేవ ।
అసమాన తేజస్వి యాగరక్షణ సేయ
ఆశీర్వదింపుమా అగ్నిదేవ ।

ఎండ కన్నెరుగని వానికెల్ల వేళ
ఆకసమ ! వెల్ల గొడుగుపై అలరవమ్మ
పంచ భూతములార ! ఓ ప్రకృతిదేవి !
సర్వ రక్షగ మా రాము సాక రారె !

రచన : ఆరుద్ర

పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ

విశ్వామిత్రుడు దారితీయగా రామలక్ష్మణు లాయన్ని అనుసరించారు.
రాముని సొగసు జితేంద్రియుడైన విశ్వామిత్రకే మహర్షి
మోహం కలిగించింది.

మునివెంట వనసీమ చనుచున్న రామయ్య
తనువెల్ల ఒలికింది తారుణ్యము
అది కనుగొన్నవారిదే కైవల్యము
ముని వెనుదిరిగి చూశాడు లావణ్యము ....

కోటి కన్నులతోటి కొలను చూసింది
కోటి గొంతులతోటి పులుగు పాడింది
కొమ్మ కొమ్మకు కన్ను రెమ్మ రెమ్మకు కన్ను
తూరుకొని ప్రతి తరువు చూసింది
రామయ్య హరువు చూసింది ....

మలయమారుత మొకటి మనిషైన రీతి
మాధుర్య రసరాశి మనిషైన రీతి
అలకలు అల్లాడ అందాలు నడయాడ
పుడమియే తిలకించి పులకలు జనియించ
తన నీడ సైతము తనలాగె శోభించ
నరుడై నడిచాడు నారాయణుడు
ఆ సొగసు చూశాడు చూశాడు
చూస్తూనె నిలిచాడు
చూపు కదలని ఆ తాపసివరుడు
తనివి తీరని ఆ తాపసి వరుడు ....

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. సుశీల,
పి. బి. శ్రీనివాస్, రామకృష్ణ, వసంత

సీతమ్మ విష్ణుగాథలే వినేది. చెలికత్తెలుకూడా ఆమెను ఆనందింపచెయ్యటానికి విష్ణుమూర్తి అవతారాలు ప్రదర్శించేవారు. వామనావతారం అంటే సీతమ్మకు ఎంతో యిష్టం.

మహావిష్ణు గాథలు మధురసుధా ధారలు
అవి విన్న వీనులే వీనులు
కనుగొన్న కన్నులే కన్నులు....

చేపయై కూర్మ రూపమై
వరాహుడై నరహరీంద్రుడై
దిగివచ్చెను యీ ధరణికి ఆదిదేవుడు
దైత్యుల తెగటార్చగ ఆ మహానుభావుడు....

బలిమితో దేవతల గెలువంగలేక
కలిమితో – జన్నముల పున్నెముల
కలిమితో స్వర్గమును కాజేయ సమకట్టె
విశ్వజిద్యాగమును తాజేయ సమకట్టె
బలిచక్రవర్తి – అసుర కుల చక్రవర్తి

అనంతా ! అచ్యుతా ! మాధవా ! రమాధవా !
ఆదుకొమ్మని ఆర్తనాదములు చేయగా
ఆదివిష్ణువే అవనికై దయచేయగా....

అడుగో.... అడుగో
అల్లనవచ్చెను వడుగు అలనల్లన వచ్చెను వడుగు
వాడసురుల చిచ్చర పిడుగు
వేసెను బుడి బుడి అడుగు
అది వేదాలకు పట్టిన వెల్లగొడుగు....

ఎక్కడిదీ పసివెలుగు
ఎవ్వరివాడో యీ వడుగు
ఏ తల్లి ఏ నోము నోచెనో
ఏ తండ్రి ఏ తపము చేసెనో....

బలి : ఏ వూరు ఓ బాబు నీది ?

వా : ఊరేగువాని వూరేది ?

బలి : ఏ పేరు ఓ బాబు నీది ?
వా : ఏ పేరు పిలిచినా నాది !
బలి : ఏమి కోరెద వీవు ?
వా : ఏమీయగల వీవు ?
బలి : మాడలా మేడలా వన్నెలా చిన్నెలా
వన్నియల చిన్నియల వలరాచకన్నెలా ?
వా : ఉట్టికి ఎక్కని పొట్టికి దక్కని
స్వర్గ సుఖమ్ములు ఎందుకులే
ముద్దూ ముచ్చట లెరుగని వడుగుకు
మూడడుగులే చాలునులే....
ఇంతింతై వటుడింతయై అంతంతై నభమంతయై
అంతేతెలియని కాంతియై అగమ్యదివ్యభ్రాంతియై
విక్రమించెను అవక్ర విక్రముడై త్రివిక్రముడై
సూర్యబింబమ్మంత శోభిల్లెను
ఛత్రమై శిరోరత్నమై
శ్రవణ భూషణమై గళాభరణమై
దండ కడియమ్మై చేతికంకణమై
నడుమునకు గంటయై అడుగునకు అందెయై
పదముకడ రేణువై....
వటుడిటుల వర్థిల్లి వర్థిల్లి వర్థిల్లి
పదునాల్గు లోకాలు పదయుగళితో కొలిచి....
ఏదీ ? ఏదీ ?
ఏది ? మూడవ అడుగు ఎచట మోపేది ?
ఏది ? చోటేదీ ?
అని వడుగు అడుగగా
తలవంచె బలిచక్రవర్తి
పాద తలముంచె శ్రీ విష్ణుమూర్తి....

రచన : గబ్బిట వెంకట్రావు పాడినవారు : పి. బి. శ్రీనివాస్

మారీచ సుబాహుల నుండి యాగ రక్షణ చేసిన శ్రీరామచంద్రుణ్ణి విశ్వామిత్రాది మునులు ఆశీర్వదించారు.

రఘు కులాలంకార రామ శ్రీరస్తు – సుగుణాభిరామ జితకామ శుభమస్తు
వీరాధివీర రణధీర విజయోస్తు – ఘన శ్యామసుందరా కల్యాణమస్తు

రచన ; డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : పి. సుశీల,
పి. బి. శ్రీనివాస్, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ

మిధిలకు వెళ్ళేదారిలో గంగానదిని దాటుతూ సూర్యవంశ శ్రేష్ఠుడైన భగీరథుని కథ, గంగావతరణ వృత్తాంతం రాముడికి చెప్పాడు విశ్వామిత్రుడు

ఇనవంశ జలజాత దినకరుడు
సత్యనిరతుడు ధర్మవ్రతుడు భగీరథుడు
తన ముత్తాతల తరింపజేయగ
గగన గంగనే జగతికి దింపగ
తపమొనరించెను ఆనాడు
అదియే నదియై నడిచెను యీనాడు....

మెచ్చితిని తపమో భగీరథా
నిశ్చల నిరంతర మనోరథా
ఇచ్చెదను వరము దిగివచ్చెదను ధరకు
మరి - నను ధరించే యోధుడెవ్వడు
నను భరించే నాథుడెవ్వడు ...

ప్రభో శూలపాణే విభో విశ్వనాధ
మహాదేవ శంభో మహేశ త్రినేత్ర
శివాకాంత శాంత స్మరారే పురారే
త్వదన్యో వరేణ్యో నమాన్యో నగణ్యః
గళమున గరళము ధరించినావే
తలపై గంగను భరించలేవా ?
భవా ! శివా ! శివా !

కదిలింది కదిలింది గంగ
కదిలి ఉప్పొంగింది గంగ
పరమరాజసభావ పరిజృంభిత నిజాంగ....

ఆకాశమే అదరగా ఐరావతం బెదరగా
నందనవనం ప్రిదులగా బృందారకులు చెదరగా
సాగింది సాగింది గంగ
సాగి చెలరేగింది గంగ

దూకింది దూకింది గంగ
ఉద్రేకాతిరేకాంతరంగ....

హరుని శిరమున పోటులెత్తగా
బ్రహ్మాండ భాండము బీటలెత్తగా
ఉల్లలిత్ గంగా మహోర్మికా వీచికా
కల్లోల ధాటి ఒక కంట వీక్షించి
సురగంగ గరువమ్ము విరువంగ నెంచి
సంకీర్ణ పటు జటాచ్ఛటల నుప్పొంగించి
దుర్గమ్ముగా మలచినాడు
గంగ-నద్భుతముగా బంధించినాడు....

జడయను అడవిని వడివడి అడుగిడి జాడ యెరుంగనిదై
తడబడి నడచుచు గడగడ వడకుచు సుడివడిపోయినదై
ఒకపరి యిటు చని ఒకపరి అటుచని మొకమే చెల్లనిదై

అగుపించని ఆ గగన గంగకై
ఆక్రందించె భగీరథుడు
ఆ మొరవిని సురధుని చెరవిడిపించెను
కరుణా భరణుడు పురహరుడు....

ఉరికింది ఉరికింది గంగ
ఉన్మత్త మానస విహంగ
మునుముందుగా భగీరథుడు నడువంగ
తన మేన పరికొత్తతరగ లుప్పొంగ

జలజలా పారుతూ గలగలా సాగుతూ
చెంగుమని దూకుతూ చెలరేగి ఆడుతూ
తుళ్ళుతూ తూలుతూ నిక్కుతూ నీల్గుతూ
ముంచివేసెను జహ్నుముని ఆశ్రమమును
కనలి ఆ ముని మింగె గంగాఝరమును....

తరలింది తరలింది గంగ
సాగరుల పాపములు కడుగంగ
సద్గతులను వారి కొసగంగ
అల భగీరథుని పేరిలపైన నిలుపంగ
తాను భాగీరథిగా పుణ్యమొసగే నదిగా....

రచన : ఆరుద్ర పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ వసంత,

శ్రీరాముని పాదస్పర్శతో అహల్యకు శాపవిమోచనమైంది.

పరమ పావనమైన శ్రీ పాదము – పాషాణమున కొసగె స్త్రీ రూపము
పతిత పావనమైన యీ పాదము – సతి పతుల కలిపింది కలకాలము....

శ్రీరాముడు మిథిలా నగర ప్రవేశం చేశాడు.
మిథిలా నగర ప్రజలకు కనువిందు చేశాడు.

ఈ పాదమందే పుట్టినది
ఎల్ల పాపాలు హరియించు గంగానది
ఈ పాద మిప్పుడు మెట్టినది
కడు యింపైన సొంపైన మిథిలాపురి
ఇంతి సీతమ్మ విలసిల్లు మిథిలాపురి ....

ఆజాను బాహువులు రాజీవ నేత్రాలు
అందాల అరుణాబ్జ చరణాలు
ఎగు భుజమ్ములవాడు నగుమోము గలవాడు
జగమేలగల మేటి మగరాయడు
హరుని విల్లును వంచు సిరికన్నె వరియించు
హరిలాగ ఉన్నాడు ఎవరీతడు ?

రాముని సొగసులు పువ్వులు అయితే
పౌరుల చూపులు తుమ్మెదలు
వాలిన చోటును వీడగలేవు
మధుర మధురమా సుధలు ....

పదముల అందం చూసే చూపు
పదముల నుండి కదలదులే
పెదవుల నవ్వు చూసే చూపు
పెదవుల వదిలి కదలదులే

రాముని అందం మకరందం
రసమయమైనది ప్రతి డెందం
రాముని చరణం అరవిందం
కొలచిన చాలు ఆనందం ....

రచన : ఆరుద్ర   పాడినవారు : పి. సుశీల, పి. బి. శ్రీనివాస్

ఉద్యానవనంలో సీతారాములు తొలిసారిగా ఒకరినొకరు చూసుకున్నారు. అతిలోక ప్రణయాలు ఆ చూపుల్లో ప్రకాశించాయి.

సీతమ్మ విహరించు పూదోటకు
మధుమాస మెపుడో వచ్చింది
కాని మరలా వచ్చింది సరికొత్త అమని
రామయ్య అటు అడుగు పెట్టాడని ....

గోరింక పిలిచింది రాచిలుకని
కోరి చూపించింది రామయ్యని
చిలకమ్మ పిలిచింది సీతమ్మని
చేయెత్తి చూపింది రామయ్యని ....

బిడియపడి చూసింది సీతమ్మ
కడగంట చూశాడు రామయ్య
ఆ రెండు చూపులు ఒకసారి కలిసె
అతిలోక ప్రణయాలు అందులో వెలసె ....

విరితోట గడిచాడు రామయ్య
విడలేక నడిచింది సీతమ్మ
ఎవరేమి రామయ్య ఊసెత్తినా
సీతమ్మ నిలువెల్ల పులకింతలే ....

రచన : ఆరుద్ర   పాడినవారు : పి. సుశీల
పి. బి. శ్రీనివాస్, రామకృష్ణ, వసంత

శ్రీరాముడు శివధనుర్భంగం చేశాడు. ఆ ముహూర్తంలోనే రావణునికి గర్వభంగమూ జరిగింది. ముల్లోకాలూ ఎదురుచూసే కల్యాణఘట్టం ఆరంభమైంది.

కల్యాణము చూతము రారండి
శ్రీ సీతారాముల కల్యాణము చూతము రారండి -

ఆకసమంత పందిరివేసి భూదేవంత అరుగును అలికి
ఆణిముత్యముల ముగ్గులుపెట్టి అంగరంగ వైభోగ భరితమా....॥
పగడపు రోకలి బంగరుకట్లు పసుపులదంచే పడతుల జట్లు
పరిపరివిధముల కొట్నముదంచి సువ్వి సువ్వి అని సుదతులు పాడే....।

సంపగి నూనెల శిరసును అంటి హరిచందనమే మేనున అలది
మణిపీఠముపై నలుగులుపెట్టి మంగళ స్నానముచేసే రాముని....॥
తీరుగ కస్తురి తిలకము తీర్చి పాదాలకు పారాణిని పెట్టి
దిష్టిచుక్కను బుగ్గను నిలిపి పెళ్లికూతురై వెలసిన సీతా....॥
వరుడు రాముడు పురుషోత్తముడే వధువు సీత ఆ జగన్మాతయే
బ్రహ్మ కడిగిన పాదము కడిగే కన్యాదాత బ్రహ్మజ్ఞాని....
ఇది నా పుత్రిక సీత శుభాంగి
ఇటు చేపట్టగ నీ అర్ధాంగి
నిత్యము నీతో నీడ విధాన
చరించగలదని జనకుడు పలికే....॥
తెల్లని ముత్యము లెర్రగమారి ఎర్రనివేమో నీలములవుతూ
తడవ తడవకో రంగును దాల్చే తలంబ్రాలు మది భ్రమింపజేసే....॥
చూచువారలకు శుభదాయకము
రక్తి భక్తి ముక్తిదాయకము
కామితార్థముల కల్పవృక్షము
కలకాలానికి నిరుపమానమూ....॥

రామదాస కృతి — పాడినవారు ; పి. సుశీల, పి. బి. శ్రీనివాస్

నిత్యకళ్యాణం పచ్చతోరణమైన సీతా కల్యాణం అనంతరం
కల్యాణ రాముణ్ణి అందరూ కొనియాడారు

రామచంద్రాయ జనక రాజజా మనోహరాయ
మామ కాభీష్టదాయ మహిత మంగళమ్ ....
కౌసలేయాయ మందహాస దాస పోషకాయ
వాసవాది వినుత సద్వరద మంగళమ్ ....
చారు కుంకుమోపేత చందనాను చర్చితాయ
హారకటక శోభితాయ భూరి మంగళమ్ ....
లలిత రత్న కుండలాయ తులసీవన మాలికాయ
జలజ సదృశ దేహాయ చారు మంగళమ్ ....
విమల రూపాయ వివిధ వేదాంత వేద్యాయ
సుజన చిత్త కామితాయ శుభద మంగళమ్ ....
రామదాస మృదుల హృదయ తామరస నివాసాయ
స్వామి భద్రగిరి వరాయ సర్వ మంగళమ్ ....


ఆనందలక్ష్మి ఆర్ట్ మూవీస్
సీతా కల్యాణం
ఈస్ట్‌మన్ కలర్
రచన: ముళ్ళపూడి వెంకటరమణ సంగీతం: కె.వి. మహదేవన్
దర్శకత్వం: బాపు నిర్మాత: పింజల ఆనందరావు